సూర్య దినపత్రిక
# సూర్య
శుక్రవారం 01 డిసెంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# అంగరంగ వైభవంగా..
# కార్తీక మాస లక్ష దీపోత్సవం

- వి ఆర్ సి మైదానంలో దీపాల వెలుగులు
- నేటి నుండి ప్రారంభం



**నెల్లూరు,మేజర్‌న్యూస్: పరమ పవిత్రమైన కార్తీక మాసంలో అద్భుత ఆధ్యాత్మిక కార్యక్రమానికి నెల్లూరులోని వీఆర్‌సీ మైదానం వేదిక కానుంది. శివ కేశవుల నామ స్మరణ, కార్తీక దీపాల వెలుగులతో మైదానం శోభిల్లనుంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కార్తీక మాసంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస లక్ష దీపోత్సవ వేడుకకు ఈ ఏడు వీఆర్‌సీ మైదానం ముస్తాబయింది. డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేందుకు రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారు, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా మైదానంలో వైద్యనాథ్ శివలింగ నమూనాను, ఉడిపి కృష్ణ భగవాన్ నమూనా ఆలయాన్ని, ఆదియోగి విగ్రహ నమూనాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.**

కార్యక్రమాల్లో భాగంగా డిసెంబర్ 1 వ తేదీ ఉదయం 9 గంటలకు గణపతి పూజ, శ్రీ వైద్యనాథ్ మహాశివుని శివలింగ ప్రతిష్ఠ, ఉడిపి కృష్ణభగవాన్ విగ్రహ ప్రతిష్ఠ, కలశ స్థాపన కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం ఉదయం 10 గంటలకు మహన్యాసపూర్వక శత రుద్రాభిషేకం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6. 45 గంటలకు శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠం పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామానంద భారతి స్వామి వారి చేతులమీదుగా శ్రీ మాన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవం ప్రారంభిస్తారు. అనంతరం స్వామివారికి విశేష అభిషేకాలు, రాత్రి 8.15 నిముషాలకు మహా శివునికి భస్మాభిషేకం, హారతులతో తొలిరోజు కార్యక్రమాలు ముగుస్తాయి.రెండో రోజు డిసెంబర్ 2న ఉదయం 9 గంటలకు 108 మంది పుణ్య దంపతులచే శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి పంచ బిల్వార్చన నిర్వహిస్తారు. అనంతరం 10 గంటలకు రుద్ర హోమం, శ్రీ లక్ష్మీ కుబేర హోమం జరుపుతారు. సాయంత్రం 5 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు, 6.45 కు శ్రీ హంపీ వీరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానాధీశులు, శ్రీ మత్ పరమహంస పరవ్రాజకాచార్య జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విద్యారణ భారతీ స్వామి వారి చేతుల మీదుగా శ్రీమాన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం ప్రారంభిస్తారు. అనంతరం 7 గంటలకు విద్యారణ్య భారతీ స్వామిచే అనుగ్రహ భాషణం ఉంటుంది. రాత్రి 8 గంటలకు శ్రీ కృష్ణ భగవానునికి నవనీత సేవ, విశేష

మిగతా 2లో

# రైతులకు సంపూర్ణ హక్కుల కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే

- వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**మనుబోలు ( మేజర్ న్యూస్)**దశాబ్దాలుగా ఎటువంటి హక్కులు లేకుండా రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సంపూర్ణ హక్కులు కల్పించాలని ఆలోచన చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రొసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ అన్నారు. గురువారం ఉదయం మనుబోలు మండల కేంద్రంలోని సిపిఆర్ కళ్యాణ మండపంలో మనుబోలు మండలానికి సంబంధించి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న 859 మంది లబ్ధిదారులకు చెందిన 1027 ఎకరాలకు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, భూములను సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్రవ్యాప్తంగా భూ హక్కులు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గత 20 సంవత్సరాలుగా పేద రైతులు భూములను సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇస్తే ఆ రైతు కుటుంబాలకు మేలు చేకూరుతుందన్న ఉద్దేశ్యంతో రైతుల కలను

మిగతా 2లో

## డిప్యూటీ సీఎం కె. నారాయణస్వామిని కలసిన
# ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి

- డిప్యూటీ సీఎం కె. నారాయణస్వామిని కలసిన ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి
- నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని డిప్యూటీ సీఎంను కోరిన ఏఎంసీ చైర్మన్
- సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య నూటికి నూరు శాతం బరిలో ఉంటారు. డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి హామీ



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె. నారాయణస్వామిని నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పుత్తూరు లోని డిప్యూటీ సీఎం నివాసానికి చేరుకున్న నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు నారాయణ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం పై పలు రాజకీయ విషయాలు చర్చించిన అనంతరం నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి

మిగతా 2లో

# సజ్జల రామకృష్ణారెడ్డి కి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు డిఆర్ ఉత్తమ్ కన్వెన్షన్ హాల్లో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కి ఆత్మీయ సమావేశ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లు.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థతో పాటుగా , ఉపాధ్యాయులకు చేస్తున్న మేలును కొనియాడారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఆశీర్వాదంతో.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా ఈరోజు.. ప్రైవేటు పాఠశాలలకు 8 సంవత్సరాల రెన్యువల్ లభించడం, అలాగే కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులరైజ్ కావడం, కేజీబీవీ ఉపాధ్యాయ ులకు వేతనాల పెంపు, ఇలా ఉపాధ్యాయులకు కలగా మారిన ఎన్నో సమస్యలను జగన్మోహన్ రెడ్డి పరిష్కరించారని తెలిపారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి.. ప్రతి పేదవాడికి విద్యా అవకాశాలు కల్పించే విధంగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని తెలిపారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు మేలు జరిగే ప్రతి అంశాన్ని సాధ్యమైనంతవరకు నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు.ఇలా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, విద్య ఉపాధ్యాయ రంగం నుంచి మద్దతు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఒక మాట ఇచ్చారంటే అది ఎంత కష్టమైనా నెరవేర్చి తీరుతారని తెలిపారు.విద్యావ్యవస్థలో, నాడు నేడు, జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడి, విద్యా కానుక పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు

మిగతా 2లో

# రైతులకు సంపూర్ణ హక్కుల కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే





సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాలకు కలిపి సుమారు 6,500 ఎకరాలకు పట్టాల పంపిణీ చేపట్టగా, అందులో ఒక్క సర్వేపల్లి నియోజక వర్గ పరిధిలోని 5 మండలాల్లో 5,023 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోట్లాది రూపాయల ఆస్తులకు సంబంధించి రైతులకు హక్కులు కల్పిస్తూ, వారి భవిష్యత్ తరాలకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. కొమ్మలపూడిలో 70 మంది గిరిజనులకు 60 కోట్ల విలువైన భూములకు, సర్వేపల్లి లో 30 మందికి 7.67 సెంట్లు భూమికి, ఇస్లాం పేటలో 152 మందికి 86 ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కుడితిపల్లి లో ఇనాం భూములను సెటిల్మెంట్ చేసి సర్వే చేపడుతున్నామని, సంక్రాంతి నాటికి అడంగల్, వన్ బి తయారుచేసి పట్టాలు అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు పంపిణీ చేస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా ఎటువంటి హక్కులు లేకుండా భూములు సాగు చేసుకుంటున్న ఎస్సీ ఎస్టీలకు సంపూర్ణ హక్కులు కల్పించి, కోట్లాది రూపాయల విలువ చేసే భూములను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం సాహసోపేతమైన నిర్ణయంగా చెప్పారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపడం, ఏ రాష్ట్రంలో లేనివిధంగా అసైన్మెంట్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు



వివరించారు. ఇల్లు లేని పేదలందరికీ కూడా ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తున్నామని, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎక్కడా లేనివిధంగా ఎస్టీల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ సాయంతో పాటు అదనంగా రూ 15వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. మనుబోలు మండలానికి సాగునీటి విడుదల విషయమై కండలేరు నుంచి నీటిని అందించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి రెండు టీఎంసీల నీటిని మనుబోలు మండల రైతులకు అందించాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు.అనంతరం లబ్ధిదారులకు భూములపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివ కృష్ణయ్య, ఎంపీడీవో ప్రసాద్, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

# అమెరికా అంతరిక్ష సంస్థకు శ్రీసిటీ-వీఆర్వీ పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి





**తడ మేజర్ న్యూస్ :**శ్రీసిటీలోని వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ పరిశ్రమ, గడచిన వారంలో ఒక ప్రముఖ యుఎస్ ప్రైవేట్ అంతరిక్ష సంస్థకు పలు భారీ ద్రవ ఆక్సిజన్ నిల్వ ట్యాంకులను ఎగుమతి చేయడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది. 37 మీటర్ల పొడవు, 6 మీటర్ల వ్యాసం, 200 టన్నుల బరువు కలిగిన ఈ భారీ నిల్వ ట్యాంక్, వీ ఆర్ వీ యొక్క ఇంజనీరింగ్ మరియు క్రయోజెనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో సంస్థ ప్రతిభను చాటి చెప్పింది. అంతరిక్ష రంగం అవసరాలకు అనుగుణంగా భారీ క్రయోజెనిక్ నిల్వ ట్యాంకుల తయారీలో ప్రపంచవ్యాప్త గుర్తింపు వీఆర్వీ కి దక్కింది.

క్రయోజెనిక్ స్టోరేజ్ సొల్యూషన్స్‌లో తమ స్థానాన్ని పటిష్టం చేస్తూ, ఈ మైలురాయిని అధిగమించినందుకు తాము గర్విస్తున్నామంటూ వీఆర్వీ మేనేజింగ్ డైరెక్టర్ జివిఎల్ రంగ్నేకర్ పేర్కొన్నారు. అత్యంత నైపుణ్యం కలిగిన తమ బృందం, శ్రీసిటీలోని తమ అత్యాధునిక ప్లాంట్ తో కలసి, ఏరోస్పేస్ పరిశ్రమ అవసరాలను తీర్చడానికి నూతన ఆవిష్కరణలతో ప్రపంచ స్థాయి ధీటైన ఉత్పత్తులను అందించడానికి నిబద్ధతతో పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆత్మనిర్భర్, 'మేక్ ఇన్ ఇండియా' చొరవ మేరకు నిబద్ధత, కృషితో కీలక రంగంలో ఎగుమతులు చేపట్టి మరో మైలు రాయిని అధిగమించిన వీఆర్వీ సంస్థను ప్రశంసిస్తూ, వీఆర్వీ యాజమాన్యానికి సిబ్బందికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు.

శ్రీసిటీలో ప్రవేశించిన మొట్టమొదటి సంస్థ వీఆర్వీ అని, ఆగస్టు 8, 2008 న, శ్రీసిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి లాంఛనంగా దీనికి భూమిపూజ చేశారని గుర్తు చేశారు.వీ ఆర్ వీ పరిశ్రమ, భారతదేశంలో నాణ్యత, నూతన ఆవిష్కరణలతో దాదాపు 15 సంవత్సరాలుగా భారీ క్రయోజెనిక్ స్టోరేజీ ట్యాంకులను భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలకు సరఫరా చేస్తోంది. 2019 మే నెలలో ఇస్రో యొక్క సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఎస్ డీ ఎస్ సీ) షార్‌కు ద్రవ నైట్రోజన్ షీల్డ్‌తో కూడిన భారీ లిక్విడ్ హైడ్రోజన్ నిల్వ ట్యాంక్‌ను సరఫరా చేయడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇటీవలి 'చంద్రయాన్' విజయవంతమైన ప్రయోగంలోను ఈ కంపెనీ ఉత్పత్తులు వినియోగించడం గమనార్హం.వి ఆర్ వీ నిరంతర విజయం సంస్థను అంతరిక్ష పరిశోధన మరియు సాంకేతికతలో ముందంజలో ఉన్న సంస్థలకు నమ్మకమైన భాగస్వామిగా నిలిపింది.

ఏరోస్పేస్ పరిశ్రమ వృద్ధికి తోడ్పడటంతో పాటు, కోవిడ్-19 సంక్షోభ సమయంలో కీలక పాత్ర పోషించి దేశవ్యాప్తంగా వైద్య ఆక్సిజన్ సిలిండర్లు, నిల్వ ట్యాంకులను వి ఆర్ వీ సరఫరా చేసింది. శ్రీసిటీ విరాళంగా తిరుపతి స్విమ్స్, బర్డ్, రుయా హాస్పిటల్స్ తో సహా తిరుపతి, నెల్లూరు జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అందచేసిన ఆక్సిజన్ నిల్వ ట్యాంకులను సకాలంలో సరఫరా చేసి వీఆర్వీ ఎంతో సహకరించింది.

వివిధ ద్రవ వాయువుల నిల్వ, పంపిణీ, బాష్పీభవనం కోసం ఉత్పత్తుల రూపకల్పన మరియు తయారీలో ప్రత్యేకత కలిగిన వి ఆర్ వీ, క్రయోజెనిక్ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తోంది.

# అంగరంగ వైభవంగా.. కార్తీక మాస లక్ష దీపోత్సవం



అర్చన, హారతులతో రెండో రోజు కార్యక్రమాలు ముగుస్తాయి. ఇక చివరి రోజు డిసెంబర్ 3న ఉదయం 8.30 నిముషాలకు విశేష ఛండీయాగం నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు 501 మంది దంపతుల తో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రం చేపట్టనున్నారు. ఇక సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభిస్తారు. 6.45 గంటలకు మంచిర్యాలకు చెందిన అభినవశుఖ, భాగవత భాస్కర బిరుదాంకిత శ్రీ బుర్రా భాస్కర శర్మ గారి చేతుల మీదుగా, శ్రీమాన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం బుర్రా భాస్కర శర్మగారిచే కార్తీక దీప వైభవం, ప్రవచనం ఉంటుంది. ఇక కార్యక్రమాల్లో ముఖ్య ఘట్టం రాత్రి 8 గంటలకు శివ పార్వతుల శాంతి కల్యాణం చేపట్టనున్నారు.

# డిప్యూటీ సీఎం కె. నారాయణస్వామిని కలసిన ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి

అవసరమైన నిధులు మంజూరు చేయించాలని డిప్యూటీ సీఎంను తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి కోరారు. అనంతరం డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు కిలివేటి సంజీవయ్యకు 2024 లో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గం కిలివేటి సంజీవయ్యను ఎమ్మెల్యే అభ్యర్థిగా నూటికి నూరు శాతం బరిలో ఉంటారని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీలో ఉన్న నాయకులలో చిన్నచిన్న విభేదాలు ఉన్నప్పటికీ వాటిని కూర్చొని పరిష్కరించుకొని అందరూ కలిసికట్టుగా పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 175/175 ఆకాంక్షను కచ్చితంగా అందరూ నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చినట్లు సమాచారం.

# సజ్జల రామకృష్ణారెడ్డికి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

దీటుగా తయారు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి దని కొనియాడారు.ఇలా విద్యాశాఖలో సంస్కరణలతో పాటు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి అనే భావనతో పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించడం, ప్రైవేటు పాఠశాలలకు రెన్యువల్ ను 8 సంవత్సరాలకు పొడిగించడం, కేజీబీవీ అధ్యాపకులకు జీతాలు పెంచడం,భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్స్ గా ప్రమోషన్లు కల్పించడం.. ఇలా ప్రభుత్వ ఉద్యోగులకు చెప్పిన దానికంటే ఎక్కువ చేశారని తెలిపారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు, మేలు చేస్తున్న సాహసోపేత నిర్ణయాలను అమలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కొనియాడారు. పలువురు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లు, కేజీబీవీ , వైఎస్ఆర్టిఎఫ్, పి ఆర్ టి యు, నాయకులు అధ్యాపకులు సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిసి ఘనంగా సన్మానించారు.

## మంత్రి కాకాణిహయాంలోనే నేలటూరు అభివృద్ధి.

### మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో సర్పంచ్ భక్తానికనకయ్య.



**ముత్తుకూరు నవంబర్ 30( మేజర్ న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి హయాంలోనే నేలటూరు గ్రామ అభివృద్ధి జరిగిందని స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య అన్నారు. గురువారం నేలటూరు గ్రామ సచివాలయం నందు సర్పంచ్ అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖల అధికారులు నిర్వహించారు. ఎంపీపీ గండవరం సుగుణ, సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివ ప్రసాద్, సచివాలయం కన్వీనర్ శీపారెడ్డి జానకిరామిరెడ్డి,అంకమ్మ, నాయకులుశీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, భక్తాని శ్రీనివాసులు ,గృహసారధులు మౌలాలి , ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, సచివాలయం డిడిఓ తులసి, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాల పట్టికను సర్పంచ్ ఆవిష్కరణ చేశారు. సుమారు 14 కోట్ల 50 లక్షల రూపాయలతో ఇక్కడ సంక్షేమం , అభివృద్ధి జరిగినట్లు ఈ పట్టిక ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లు సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి తెలియపరచాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సైక్లోన్ పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి...తాసిల్దార్ నాగరాజు..



**సంగం.మేజర్ న్యూస్.** సైక్లోన్ ప్రభావం తో రానున్నమూడు నాలుగు రోజుల్లో జిల్లాలో అధిక వర్షాలుపడనున్నాయని దీనిపై అధికారులందరూ అప్రమత్తంగాఉండాలని మండల అధికారులను మండల తాసిల్దార్ నాగరాజు ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తుపాను గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రానున్నమూడు నాలుగు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా కూడిన భారీవర్షాలు కురుస్తాయని అధికారులుతో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల అధికారులంతా తప్పకుండా కార్యాలయంలో ఉండాలని ఆయన సూచించారు. మండలంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామాలలో ముందస్తు చర్యలో భాగంగా పశు జాతిని కాపాడుకునే చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల గట్లు తెగిపోకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు రైతులకు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ ఆధ్వర్యంలో సోలార్ వీధి లైట్లు ఏర్పాటు

**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం, తమ్మినపట్నం గ్రామ సమీపంలోని జిందాల్ పవర్ ప్లాంట్ వారి సౌజన్యంతో తీరప్రాంత గ్రామాలైన తమ్మినపట్నం, వరగలి,మోమిడి గ్రామాలలో గురువారం సోలార్ వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.జిందాల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం చేసే మంచి పనులకు గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.జిందాల్ పవర్ ప్లాంట్ వారి ద్వారా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేశామని,రాబోయే రోజుల్లో కూడా మరిన్ని మంచి పనులు చేయుటకు ప్రయత్నాలు జరుగుతాయని సి.యస్.ఆర్ మేనేజర్ మ్యాధ్యు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములకు హక్కు పత్రాలు పంపిణీ



### - పేదల పక్షపాతి జగన్

### - ఎంఎల్ఏ వెలగపల్లి

**గూడూరు, మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు అని ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం డివిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు పేదలకు ప్రభుత్వ ఇచ్చిన భూముల విషయంలో శాశ్వత హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములు 20 సంవత్సరాలు అనుభవంలోఉన్న లబ్ధిదారులకు ఆ భూముల పై శాశ్వత హక్కులు కల్పించాలని నిర్ణయించడం చారిత్రకమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని మరోసారి రుజువు అయిందని పేర్కొన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల భూములు లాక్కునేందుకు భూస్వాములకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఎంఎల్సీ కళ్యాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా పనచేస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శాశ్వత హక్కులు పొందిన రైతులు స్వంత భూముల మాదిరిగా క్రయవిక్రయాలు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, డిఆర్ఓ పెంచలకిషోర్, ఆర్డిఓ కిరణ్ కుమార్ ఎమ్మార్వోలు, జడ్పీటీసీలు మన్నెం శీనయ్య, రామకృష్ణ, చిప్పల వెంకటయ్య, యామిని, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## భూహక్కు పట్టాల పంపిణీ

**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా గత 20 సంవత్సరాల నుండి భూములను తమ ఆధీనంలో పెట్టుకొని పొజిషన్ సర్టిఫికెట్ తో సాగు చేసుకుంటున్న రైతులకు శాశ్వత భూహక్కు పట్టాలను గురువారం జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపీపీ పద్మజా రెడ్డి, తాసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో భాస్కర్ ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు మండలంలో మొత్తం 271 పట్టాలకు గాను 755.69 ఎకరాల భూమి లబ్ధిదారులకు పట్టాలు అందించి సొంతం చేసినట్టు తహసిల్దార్ పి లక్ష్మీ నరసింహ ం తెలిపారు అలాగే నూతనంగా 7 అసైన్డ్ భూముల పట్టాలను అందించామన్నారు గత 20 సంవత్సరాల నుండి భూములు తమ ఆధీనంలో ఉన్న ఎలాంటి ప్రయోజనం లేకుండా ఉండిందని ప్రభుత్వం తమ బాధలను గుర్తించి పట్టాలు అందించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టాల కొరకు కృషిచేసిన ఎమ్మెల్యే విక్రం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ



రవితేజ, జేఏసీ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి,సీనియర్ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు, పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి, సిబివరం సర్పంచ్ నరసయ్య,, షేక్ జిలాని వీఆర్వోలువివిధ గ్రామాలకు చెందినరైతులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కాకాణిహయాంలోనే నేలటూరు అభివృద్ధి.

### మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో సర్పంచ్ భక్తానికనకయ్య.

**ముత్తుకూరు నవంబర్ 30( మేజర్ న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి హయాంలోనే నేలటూరు గ్రామ అభివృద్ధి జరిగిందని స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య అన్నారు. గురువారం నేలటూరు గ్రామ సచివాలయం నందు సర్పంచ్ అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖల అధికారులు నిర్వహించారు. ఎంపీపీ గండవరం సుగుణ, సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివ ప్రసాద్, సచివాలయం కన్వీనర్ శీపారెడ్డి జానకిరామిరెడ్డి,అంకమ్మ, నాయకులుశీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, భక్తాని శ్రీనివాసులు ,గృహసారధులు మౌలాలి , ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, సచివాలయం డిడిఓ తులసి, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాల పట్టికను సర్పంచ్ ఆవిష్కరణ చేశారు. సుమారు 14 కోట్ల



50 లక్షల రూపాయలతో ఇక్కడ సంక్షేమం , అభివృద్ధి జరిగినట్లు ఈ పట్టిక ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లు సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి తెలియపరచాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పఠన సామర్థ్యాలు పెంపుకు కృషి.

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు జరుగుతున్న ఆంగ్ల విషయ పాఠశాల సముదాయ సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయ లకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. తదుపరి జిల్లా ఉన్నత పాఠశాల వెంగళరావునగర్ ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు జ్యోతి శ్రీనివాసులు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఆంగ్ల బోధన హరిదాసు వేషంలో బుర్రకథ రూపంలో బోధించడం తిలకించి ఉపాధ్యాయుని అభినందించారు. ఈ విధంగా అందరూ ఉపాధ్యాయులు ఏదో ఒక నైపుణ్యంతో వినూత్నంగా బోధించడం వలన విద్యార్థులు త్వరగా గ్రహించి వారి యొక్క పఠన అభ్యసన నైపుణ్య సామర్థ్యాలను మెరుగు పరుచుకుంటారని తెలియజేశారు. ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా బోధించడం వలన విద్యార్థులు త్వరగా గ్రహించి వారి యొక్క అభ్యసన నైపుణ్యాలను మెరుగుపరచుకుంటారని, లెర్నింగ్ స్కిల్స్ మెరుగుపడతాయని తెలియజేశారు. ఈ ఆంగ్ల విషయ పాఠశాల సముదాయ సమావేశమునందు ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు, పాఠశాల సముదాయ అధ్యక్షులు%ఉ% ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు గారుపాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

తోటపల్లి గూడూరు మండలం, వెంకన్న పాళెం గ్రామ పంచాయితీలోని చెరువులో చేపల వేలం తేది 02- 12- 2023 న మధ్యాహ్నం 2:00 గంటలకు వెంకన్నపాళెం సచివాలయములో జరుగును. కావున వేలం పాటలో పాల్గొనువారు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను.

సం/- పంచాయితీ కార్యదర్శి

## అసైన్డ్‌రైతులకు శాశ్వతపట్టాలు మహత్తరఅవకాశం -ఎంపిపి "కేతా"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతులకు అన్ని వసతులు సమకూర్చాలని, సాగునీరు, ఎరువులు, విత్తనాలు సకాలంలో పుష్కలంగా అందించాలని ప్రత్యేకంగా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అసైన్డ్‌రైతులకు తమ పొలాలకు శాశ్వతపట్టాలిచ్చేలా నిర్ణయించడం వారికి మహత్తర అవకాశమని ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రెవిన్యూడివిజన్ కార్యాలయంలో ఆర్డీవో కె.మధులత, ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు అసైన్డ్‌భూముల రైతులకు శాశ్వతపట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 20సంవత్సరాలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన డిఫారంపట్టా రైతులకు శాశ్వత పట్టాలిచ్చేలా ముఖ్యమంత్రి నిర్ణయించగా స్థానిక శాసనసభ్యులు అలాంటి అర్హులందరి జాబితాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయించారని కేతా పేర్కొన్నారు. డిఫారం రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు, క్రయ,విక్రయ అవకాశం, రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం సాహసోపేతమైన బృహత్తర కార్యక్రమమని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. డిఫారం రైతులకు మరింతప్రయోజనకర నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను నియోజకవర్గంలో సక్రమంగా అమలయ్యేలా పర్యవేక్షిస్తూ అర్హులందరికి ప్రయోజనం చేకూరుస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలను అందరూ ఆదరించాలని, ఆశీర్వదించాలని వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఈసందర్భంగా అర్హులైన పేదలకు కూడా భూపట్టాలు పంపిణీచేయగా ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు ప్రత్యేకంగా కృషిచేస్తుందని, ఎమ్మెల్యే చొరవతో మండలంలో తొలివిడతగా 38మందికి పట్టాలు లభించాయని కేతా పేర్కొన్నారు. ఆత్మకూరు సింగికేట్‌రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రయోనం పొందేందుకు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 38మందికి పట్టాలు, 32మందికి అసైన్డ్‌భూముల శాశ్వతపట్టాలను ఆర్డీవో, ఎంపిపి తదితరులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక తహశీల్దారు జగదీష్‌బాబు, ఆర్ఐ వృద్ధి, ఆరవేడు, పమిడిపాడు, బి.చిరువెళ్ళ సర్పంచ్‌లు సూరం ప్రసాదురెడ్డి, మాలెపాటి సతీష్‌నాయుడు, బొలిగర్ల వెంకటేశ్వర్లు, విఆర్వోలు రమణయ్య, ఎస్.కృష్ణయ్య&, వై.కృష్ణయ్య, ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఆర్‌పిడిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సిద్ధం పెంచలనరసయ్య, పట్టాలు పొందిన లబ్దిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు,బాలింతలకు సరుకుల పంపిణీలో మార్పులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే టిహెచ్ఆర్ (సరుకులు) పంపిణీలో స్వల్ప మార్పులు జరిగాయని, అంగన్‌వాడీ కార్యకర్తలు గమనించాలని స్థానిక ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట, చేజర్ల, సంగం మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు టిహెచ్ఆర్‌ను నెలలో ప్రతి తొలి, మూడవ శుక్రవారం పంపిణీ జరుగుతుందేదని, ఈడిసెంబర్ నుండిమార్చిన నిర్ణయం ప్రకారం నెలలో ప్రతి రెండవ, నాలుగవ శుక్రవారంలలో పంపిణీ చేయాలని రత్నమ్మ పేర్కొన్నారు. ఈ మార్పును అంగన్‌వాడీ కార్యకర్తలు గుర్తించి తమ లబ్దిదారులకు సమాచారమివ్వాలని ఆమె కోరారు. సరుకులను స్వీకరించే సమయంలో వాటిని తయారుచేసిన తేదీలను సరిచూసుకోవాలని రత్నమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు.

# పేదలకు మేలుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం







### అర్హులకు భూపట్టాలు

### అసైన్డ్‌రైతులకు శాశ్వతపట్టాలు

### ఆర్డీవో మధులత

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పేదలకు మేలుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే అర్హులైన పేదలకు భూములను పట్టాలుగా ఇచ్చేలా ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత పేర్కొన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో అర్హులకు భూపట్టాల పంపిణీ, గతంలో డిఫారంగా భూములు ఇచ్చిన రైతులకు శాశ్వతహక్కుల పట్టాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు మండలంలోని ఆరవేడు, నారంపేట, రామస్వామిపల్లి, మహిమలూరు, నాగులపాడు, తదితర గ్రామాలకు చెందిన 38మంది పేద లబ్దిదారులకు భూపట్టాలను పంపిణీ చేశారు. 20సంవత్సరాలకు ముందు డిఫారం అసైన్‌మెంట్ భూములిచ్చిన రైతులకు శాశ్వతపట్టాలుగా ఇచ్చేలా నిర్ణయించగా మండలంలో 277మంది అర్హులుగా ప్రభుత్వం ఆమోదించడంతో వారిలో 32మందికి ఆర్డీవో మధులత పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మధులత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన నిరుపేదల భూమిలేని పేదలను గుర్తించి వారికి తొలివిడతగా పట్టాలు మంజూరు చేసి పంపిణీ చేశామన్నారు. నిరుపేదలకు సాగుకు భూములిచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి సంకల్పించగా ఆమేరకు అర్హులను గుర్తించి వారికి భూమి మంజూరయ్యేలా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేకశ్రద్ధతో కృషిచేశారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈభూములను లబ్దిదారులు సాగుచేసుకొని తద్వారా జీవనోపాధి పొందాలని ఆమె సూచించారు. 20సంవత్సరాల క్రితం డిఫారం పట్టాలు పొందినవారికి క్రయ,విక్రయాల అవకాశం ఉండేదికాదని, ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం మేరకు శాశ్వతపట్టాలు మంజూరు చేస్తున్నామని, దాంతో ఆరైతులు తమ పొలాలను విక్రయించుకోవచ్చని, రిజిస్ట్రేషన్ అవకాశం ఏర్పడిందని మధులత పేర్కొన్నారు. ఈ అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు సింగికేట్ రైతుసేవాసహకార సంఘ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డిలు ప్రసంగించగా స్థానిక తహశీల్దారు జగదీష్‌బాబు, ఆర్ఐ వృద్ధి, ఆరవేడు, పమిడిపాడు, బి.చిరువెళ్ళ సర్పంచ్‌లు సూరం ప్రసాదురెడ్డి, మాలెపాటి సతీష్‌నాయుడు, బొలిగర్ల వెంకటేశ్వర్లు, విఆర్వోలు రమణయ్య, ఎస్.కృష్ణయ్య&, వై.కృష్ణయ్య, ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఆర్‌పిడిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సిద్ధం పెంచలనరసయ్య, పట్టాలు పొందిన లబ్దిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలోనైనా బ్లీచింగ్,మలాథియాన్‌కు నోచుకోని ఆత్మకూరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణం, మున్సిపల్ పరిధిలోని ఇతర గ్రామాలు ఈవర్షాకాలపు సీజన్‌లో కూడా పిడికెడు బ్లీచింగ్‌కు కానీ, కాసింత మలాథియాన్ పిచికారీకికానీ నోచుకోలేదు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలో బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కానీ, దోమలనివారణకు మలాథియాన్ పిచికారి చేసిన దాఖలాలు లేనేలేవు. కనీసం వర్షాకాలంలోనైనా బ్లీచింగ్ చల్లగలరని, దోమలనివారణకు చర్యలు తీసుకోగలరని అందరూ ఆశించారు. కానీ పాలకులు, అధికారులు ఆయోచనే చేయలేదు. అధికారులు ఏంచేయగలరు, పాలకులు నిర్ణయించాలి, తీర్మానాలు చేయాలి, నిధులు సమకూర్చాలి అని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఏదేమైనా రెవిన్యూ డివిజన్‌కేంద్రం, మున్సిపల్ కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రమైన ఆత్మకూరులో ఏడాదిగా ఈదుస్థితి అత్యంత విచారకరం కాగా మరి పాలకులు ఏవిధంగా భావిస్తుంటారో అర్థం కావడం లేదు.వర్షాకాలం కాలువల్లో మురదపేరుకుపోతుండడం, పందులు స్వైరవిహారం చేస్తుండడం, దుర్గంధభరితంగా ఉంటూ దోమలు విపరీతంగా పెచ్చుపెరిగి పోతూ జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈదోమల బెడదతోనే ఇటీవల పట్టణంలో జ్వరాలు తీవ్రంగా సోకాయని పలువురు చెబుతున్నారు. అసలు పట్టణంలో మున్సిపాలనలో బ్లీచింగ్ చల్లకపోవడం, దోమలనివారణ మందును పిచికారీ చేయించకపోవడం అంటే అందరికీ ఆశ్చర్యకరంగా, విడ్డూరంగా ఉంటోంది. బ్లీచింగ్ కొనుగోలుకు ఏడాదిక్రితం కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేశారు. కానీ ఇప్పటికి ఆబ్లీచింగ్ తెప్పించారోలేదో కానీ పట్టణంలో చల్లిన దాఖలాలు లేవు. అక్కడక్కడా పరిశీలిస్తే ఆరునెలల క్రితం అక్కడక్కడా మొక్కుబడిగా బ్లీచింగ్ చల్లారని, ఒక్కరోజు దోమలనివారణ మందును పిచికారీ చేయించినట్లుగా ఉందని చెబుతుండగా అత్యధికంగా జనాలు ఆఊసే లేదంటున్నారు. మరి పాలకులకు ఎప్పటికి బుద్ధిపుడుతుందో చూడాల్సి ఉంది.

# విద్యార్థులకు నైపుణ్యాలను పెంచాలన్నదే లక్ష్యం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచాలన్నదే తమ కాలేజి యాజమాన్య లక్ష్యమని, అందుకుగాను తరచూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తుంటామని ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దేవానంద్ పేర్కొన్నారు. కాలేజిలో దేవానంద్ అధ్యక్షతన చెన్నైకు చెందిన ఎంఆర్ఎల్ టెక్ సొల్యూషన్స్ కంపెనీ ప్రతినిధులు ఆస్కార్స్, సోమశేఖర్‌ల ఆధ్వర్యంలో ఈనెల27వతేదీనుండి ప్రత్యేక వర్క్‌షాపును ప్రారంభించారు. గురువారం సాయంత్రం ఈ వర్క్‌షాపును ముగించారు. నాలుగురోజుల పాటు సిఎస్ఇ, ఏఐఎంఎల్ విభాగాల విద్యార్థులకు ఈ వర్క్‌షాపును (మాస్టరింగ్ ఐవోటి విత్ క్లౌడ్ అప్లికేషన్)ను ఘనంగా నిర్వహించారు. ఆయా విభాగాల విద్యార్థులకు చెన్నై కంపెనీ ప్రతినిధులు వివిధ సాంకేతిక అంశాల గురించి అవగాహన కల్పించి నైపుణ్యాలను పెంచేందుకు యత్నించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దేవానంద్ మాట్లాడుతూ తమ కాలేజిలో అభ్యసించే విద్యార్థులు మంచి సాంకేతిక విద్యపొందడంతోపాటు నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేకంగా కృషిచేస్తుంటామని, బోధన కూడా అత్యంత నాణ్యంగా ఉండేలా చూస్తుంటామని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌ను అత్యంత ఘనంగా, ప్రయోజనకరంగా నిర్వహించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాలేజిలోని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్‌హెచ్చరికలదృష్ట్యా అందరూ అప్రమత్తంగా ఉండాలి -ఆర్డీవో మధులత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు డివిజన్‌లో ఇటీవల కురుస్తున్న ఓమోస్తరు వర్షం తోపాటు అల్పపీడనం, తుఫాన్ హెచ్చరికలు, దాంతో భారీ వర్ష సూచనలున్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఆర్డీవో కె.మధులత కోరారు. బంగాళాఖాతంలో అల్పపీడనం, తుఫాన్ అంటూ హెచ్చరికలు వెలువడుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వర్షపు పరిస్థితిని గమనించాలని, ఏదేని పంటనష్టం, ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవిస్తే వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఈవర్షాల దృష్ట్యా తమ కార్యాలయంలో ఒక కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేశామని, వర్షం వలన ఏదేని ఇబ్బందులు కలిగితే 9100948215, 9494583818 నెంబర్లద్వారా సమాచారమివ్వాలని మధులత ప్రజలకు సూచించారు. వర్షపుపరిస్థితిని పరిశీలించేందుకు, అవసరమైతే వెంటనే సహాయకచర్యలు తీసుకునేలా సమాచారమందించేందుకు 24గంటలపాటు అందరికీ అందుబాటులో ఉండేలా తమ కార్యాలయంలోనే ఉండేందుకు కొందరు అధికారులను, సిబ్బందిని నియమించామని ఆర్డీవో మధులత వివరించారు. మండల స్థాయి అధికారులు, గ్రామీణస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రం నుండి వచ్చే సమాచారం, మండలంలో జరుగు విపత్తులకు స్పందించి తగు సమాచారం తెలియజేయాలని ఆమె ఆదేశించారు.ప్రజలు కూడా వర్షం వలన వచ్చే ఇబ్బందులను సంబంధిత సిబ్బందికి సమాచారమివ్వాలని కూడా మధులత కోరారు. భారీవర్షాలకు ఏదేని ముంపుకుగురయ్యే ప్రాంతాలను గుర్తించాలని, అవసరమైతే వారికి పునరావాసకేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మధులత పేర్కొన్నారు. ఆత్మకూరు డివిజన్‌లో భారీ వర్షాలు కురిసే పరిస్థితి ఉంటే తాము అప్రమత్తంగా ఉన్నామని, అన్నీ అవసరమైన ముందస్తు చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆర్డీవో మధులత పేర్కొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగ ఆట కట్టించిన పోలీసులు.




**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** జల్సాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి జిల్లాలో మోటార్ సైకిల్ ల దొంగతనాలకు పాల్పడుతున్న గజదొంగను నెల్లూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముద్దాయి మోటర్ వాహనాలను ఎక్కువగా పార్కింగ్ చేసిన బస్టాండు, హాస్పిటల్స్, మాల్స్, రైల్వే స్టేషన్ ప్రదేశాలను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతుంటాడని తెలిపారు.20 కేసులలో 22 బైకులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ కేసులో చాకచక్య ముగా, ప్రతిభను చూపిన నెల్లూరు రూరల్ స్టేషన్ డీఎస్పీ వీరాంజనేయ రెడ్డి, సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ లక్ష్మణరావు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.



## చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.....

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..** తిరుమల పర్యటన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఘన స్వాగతం పలికారు

## చంద్రబాబుకు స్వాగతం పలికిన మాజీ మంత్రి పరసారత్నం



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం కోసం గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరసా రత్నం చంద్రబాబుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరసారత్నం చంద్రబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# ఎన్నికల నగారా మోగే వేళయిందా....

## -సెక్టార్ ఆఫీసర్ల నియామకం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగెందుకు వేళయిందా అనే పరిస్థితి కన్పిస్తుంది. ఇప్పటికే నియోజవర్గ ఆర్వో లను ప్రభుత్వం నియమించింది. తాజాగా ఆత్మకూరు నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాలకు సెక్టార్ ఆఫీసర్లను నియమిస్తూ స్థానిక ఆర్డీవో, ఆర్వో కె. మధులత ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు మార్చి నెలలో అని, ఏప్రిల్ నెలలో అని ప్రచారం సాగుతుంది. ఈ నియామకాలు చూస్తుంటే ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చకాచకా జరిగేలా ఉన్నాయి. నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో 1,2,3,4,5,6,7 పోలింగ్ కేంద్రాలకు ఎస్ వో గా హౌసింగ్ ఏ ఇ కె. రవికుమార్, 8,9,10,11,12,13,14 పి ఎస్ లకు ఎం ఇ వో నజీర్, 15,16,17,18,19,27,28,30 పి ఎస్ లకు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఇ రవితేజ, 2021,24,25,26,31 పి ఎస్ లకు ఎం ఏ వో రామ్మోహనరావు, 29,38,39,40,41,42,43,94 పి ఎస్ లకు ఇరిగేషన్ ఏ ఇ యాసిన్, 22,23,32,33,34,35,36,37 పి ఎస్ లకు ఆర్ అండ్ బి ఏ ఇ అనిల్ కుమార్, అనంతసాగరం మండలం లోని 44,45,46,47,58,59,60,61 పి ఎస్ లకు సోమశిల డి ఇ రవీంద్ర ప్రసాద్, 67,68,69,70,71,72,73 లకు ఎం ఏ వో శ్రీధర్ రెడ్డి, 62,63,64,65,66,74,75 లకు ఇరిగేషన్ ఏ ఇ పెద్దిరెడ్డి, 48,53,54,55,56,57,76 లకు హౌసింగ్ ఏ ఇ శరత్ చంద్ర, 49,50,51,52,77,84,85,86 లకు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఇ సుదర్శనబాబు, 78,79,80,81,82,83,87,88,89 లకు ఎండివో ఆఫీస్ ఏ వో మస్తాన్, ఆత్మకూరు మండలంలో 116,117,118,119,127,128,129,130,131,132 లకు ఎం ఏ వో కిషోర్ బాబు, 110,111,112,113,114,115 లకు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఇ నయోమి, 95,96,97,98,99,100,101,102 లకు సోమశిల డి ఇ మురళీకృష్ణా రెడ్డి, 90,90,92,93,154,160,161,162 లకు హౌసింగ్ ఏ ఇ అబ్దుల్ జమీల్, 103,104,105,106,107,108,109 లకు ఇరిగేషన్ ఏ ఇ సురేష్ బాబు, 133,134,135,136,137,138,139,140 లకు సోమశిల ఏ ఇ పరమేశ్వర రెడ్డి, 141,142,143,144,145,146,147,148 లకు ఎం ఇ వో చలపతి,120,121,122,123,124,125,126,192 లకు ఎం ఇ వో నజీర్ బాషా, 149,150,151,152,188,189,193,194,195 లకు హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్, ఏ ఎస్ పేట మండలం లోని 153,163,164,165,166,167,168,169,170,172 పి ఎస్ లకు ఇరిగేషన్ ఏ ఇ పెంచలయ్య, 155,156,157,158,159,173,174 లకు ఎం ఇ వో జ్యోతి, 171,175,176,177,178 లకు ఎం ఏ వో రజని, 179,189,181,182,183 లకు ఎం ఇ వో సాయిప్రసాద్, 184,185,186,187,190,191 లకుఇరిగేషన్ ఏ ఇ పుల్లయ్య, సంగం మండలం లోని 213,214,215,216,217,218 లకు ఎం ఏ వో శ్రీహరి, 196,197,198,217,212,219 లకు హౌసింగ్ ఏ ఇ కరీముల్లా, 199,200,201,202,203,204,205,206,207,208,209,210 లకు ఎం ఇ వో జానకిరామ్, 220,221,222,223,224,225,226 లకు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఇ బ్రహ్మయ్య, 227,228,229,230,231,232,235 లకు ఇరిగేషన్ ఏ ఇ కృష్ణ, 237,238,236,233,234 లకు ఎండివో ఆఫీస్ ఏ వో జ్యోతిర్లక్ష్మీ, చేజర్ల మండలంలోని 239,240,241,266,267,268,269 లకు ఎండివో ఆఫీస్ ఏ వో విజయలలిత, 256,262,263,264,265,242,243 లకు సోమశిల ఏ ఇ నారాయణ రావు, 245,244,256,246253,254 లకు ఇరిగేషన్ ఏ ఇ సురేష్ బాబు,252,251,250,249,248,247 లకు ఎం ఏవో శశిధర్, 257,258,,259,260,261,270,271 లకు ఎం ఈవో కళాధర్, 272,273,274,275,273,276,278 లకు ఆర్ అండ్ బి ఏ ఇ శ్రీనివాసులు లను సెక్టార్ ఆఫీసర్లు గా నియమించారు. ఇరిగేషన్ ఇ ఇ వెంకటేశ్వర్లు, సోమశిల ఇ ఇ వెంకట రమణా రెడ్డి, పి ఆర్ డి ఇ సురేష్ బాబు, ఇరిగేషన్ ఏ ఇ రాజశేఖర్ లను రిజర్వు లో ఉంచుతూ ఆర్డీవో మధులత ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలనీ -ముఖ్యమంత్రికి లేక కార్యక్రమం

**నెల్లూరు మేజర్ న్యూస్** గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీలను గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామ వార్డు సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 528 మంది ఎనర్జీ అసిస్టెంట్స్ సెక్రటరీ లు అందరూ విరివిగా వారి వారి పోస్టాఫీసు పరిధిలో పాల్గొన్నారు అదే విధంగా నెల్లూరు నగరంలో పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద నెల్లూరు జిల్లా ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సాయి విశ్వ నాథ్.కో కన్వీనర్ సిహెచ్ పెంచయ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కిషోర్ పెంచలయ్య వాళ్లతో కలిసి టౌన్ పరిధిలో గల ఎనర్జీ సెక్రటరీలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ అసోసియేషన్ కన్వీనర్ సాయి విశ్వ నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అవినీతి రహితంగా నేరుగా త్వరతిగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల నందు19 శాఖల ఉద్యోగులను నియమించి వారి ద్వార ప్రజలకు మెరుగైనటువంటి సేవలును అందించేందుకుగాను నూతన వ్యవస్థను తీసుకు వచ్చిందని వారన్నారు అయితే సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని అయితే ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారని వారన్నారు.అందరిలాగే సచివాల వ్యవస్థలో భాగంగా ఎనర్జీ అసిస్టెంట్ లను కూడా నియమింపబడ్డని అందరికీ వర్తించే పనివేళలు సెలవులు వర్తిస్తాయని అవేవి వర్తింప చేయకుండా విద్యుత్ సంస్థలు బ్రిటిష్ చట్టాలను అమలు చేస్తూ బానిసలకన్నా హీనంగా పనిచేయిస్తున్నారని వారు వాపోయారు సచివాల వ్యవస్థ ఏర్పాటు అయ్యి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేటికి కూడా మెడికల్ లీవ్ ఈ ఎల్ తో పాటు



సాధారణ సేవలకు కూడా అమలు కావడంలేదని నో వర్క్ నో పే అంటూ జీతాలలో కోత విధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు పగలు రాత్రి పండుగ ఆదివారం అన్న తేడా లేకుండా వారి యొక్క సర్వీసు రూల్స్ ప్రకారం 24/7 పనిచేయిస్తూ మానసికంగా ఒత్తిడికి గురిచేసి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 140 మంది సచివాలయ ఎనర్జీ సెక్రటరీల మరణానికి కారణం అవ్వడమే కాకుండా మరో 300 పైబడి అంగవైకల్యం చెందడానికి బాధ్యులయ్యారని వారన్నారు ఇప్పటికైనా సచివాలయ వ్యవస్థ మమ్మల్ని సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని లేదా విద్యుత్ సంస్థలోని ఉద్యోగులకు అమలు చేస్తున్న పాత సర్వీస్ రూల్స్ నే అమలు చేసి విద్యుత్ ఉద్యోగులుగా నన్న గుర్తించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పై సమస్యల పరిష్కారం కొరకు అనేక దఫాలుగా ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేనందున విధిలేని పరిస్థితులలో ఈ క్రింద తెలుపబడిన కార్యచరణ చేపడుతున్నట్లు వారు ఈ కార్యక్రమంలో జిల్లా తదితరులు నాయకత్వం వహించారు

# రైతన్నలు సర్వహక్కులు కలిగిన భూ యజమానులుగా చేసిన ప్రభుత్వం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో రైతన్నలు సర్వహక్కులు కలిగి భూ యజమానులుగా స్వతంత్రంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తాసిల్దార్ చొప్ప రవీంద్రబాబు తెలిపారు అసైన్మెంట్ భూములపై సంపూర్ణ హక్కులు కలిగి ఉండేలా మండలంలోని సుమారు 8338 కుటుంబాలకు 17151 ఎకరాలు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరు కాగా సర్పంచి ఎన్ సుజనా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్త అసైన్మెంట్ భూములకు 277 మంది లబ్ధిదారులకు 465.57 ఎకరాల భూమి కి 2003 వ సంవత్సరానికి ముందు ఇచ్చిన అసైన్మెంట్ పట్టాలకు 3725 కుటుంబాలకు 9332.60 ఎకరాలు టూ కింద 175 కుటుంబాలకు 838.40 ఎకరాలు అలాగే చుక్కల భూములు సమస్యలను పరిష్కరించి 305 కుటుంబాలకు 484.33 ఎకరాలు అలాగే నేషనల్ కటాస్ భూములు పంపిణీ చేసేందుకు ప్రతిపాదనలో జిల్లా పాలనాధికారికి పంపామని వారం రోజుల్లో అవి కూడా వస్తాయన్నారు ఆదేశాలు రాగానే 3650 కుటుంబాలకు 5602.67 ఎకరాల భూమి అలాగే ఎస్సీ వర్గాల కుటుంబాలకు స్మశాన భూములకు సంబంధించి నాలుగు గ్రామాలకు సంబంధించి రెండు పాయింట్ రెండు, ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తామన్నారు అదేవిధంగా డిస్ప్యూటీ రిజిస్టర్ లో పొరపాటుగా నమోదైనవి రెండు వందల రెండు కేసులు ఉండగా వాటిని కూడా పరిష్కరించి 425.25 ఎకరాల భూమిని ఆ లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద వర్గాల ప్రజలకు కులమత వర్గ పార్టీ రహిత సిద్ధాంతంతో భూమిలేని నిరుపేదలకు భూములు ఇచ్చి ఎన్నో





సంవత్సరాలుగా తన ఆధీనంలో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలిచ్చి వారి కళ్ళల్లో వెలుగు నింపేందుకు వారికి సర్వహక్కులు కల్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు మేనిఫెస్టోలో చేర్చిన అంశాలను తప్పకుండా అమలు చేస్తూ ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు 2024 ఎన్నికలలో తిరిగి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి గణపం రమేష్ రెడ్డి మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పంచాయతీల సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు ఉన్నారు

# అదానీ ఫౌండేషన్ ఆర్వో ప్లాంట్లపై ఆపరేటర్లకు శిక్షణ.

**ముత్తుకూరు నవంబర్ 30( మేజర్ న్యూస్)** అదా నీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఆర్వో ప్లాంట్ల ఆపరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించింది . గురువారం ఈ తరగతులను ఏర్పాటు చేయగా ఆపరేటర్లు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో శుద్ధి జల కేంద్రాల నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు ఇచ్చారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ లిమిటెడ్, అదాని ఫౌండేషన్ ఈ శిక్షణ కల్పించింది. మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన కృష్ణపట్నం, ముత్తుకూరు ,ఆదాలనగర్ , చలివేంద్రం, నారికేళ్ళపల్లి గ్రామాల్లో ఈ ఫౌండేషన్ ద్వారా శుద్ధి జల కేంద్రాలు గ్రామస్తులకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నాయి. దీనికి సంబంధించి కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా కేంద్రాల ఆపరేటర్లు రోజువారి ప్లాంట్ ఆపరేషన్ నిర్వహణ శిక్షణ పొందారు. ఆపరేషన్ ఆధారిత శిక్షణ ఇవ్వబడింది. ఆపరేటర్లకు శిక్షణను అదాని కృష్ణపట్నం పోర్టు పర్యావరణ పరిరక్షణ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, టి రవీంద్ర సంయుక్తంగా ఇవ్వడం జరిగింది. కార్పొరేట్ వ్యవహారాల హెడ్ వేణుగోపాల్,ఆర్థిక విభాగం శ్రీకాంత్, కల్నల్ , గంగా సతీష్,



కళ్యాణ్, గాయత్రి, అదేవిధంగా అపోలో ఫౌండేషన్ చెందిన భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ కల్పిస్తూ జలామృతం కమ్యూనిటీ ఫండ్ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన



**ఉదయగిరి మేజర్ న్యూస్.**అన్నివర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన, సాగిస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నేలటూరు గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు. కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డుతోపాటు పార్టీ చెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, ఎం ల్ స్ సురేష్, పతకం రాములు, దారపనేని చెన్నకేశవులు,ఇత్తడి రమణయ్య పెండ్యాల సుబ్బారావు ఎం పి డి ఓ ఈ స్వరమ్మా ఈవోపీఆర్డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, మంచినీళ్ల సమస్య ఉంటే కాల్ చేయండి.

### గ్రామ సచివాలయం డి డి ఓ చక్రం వెంకటేశ్వర్లు.



**ముత్తుకూరు నవంబర్ 30( మేజర్ న్యూస్)** డ్రైనేజీ సమస్యతో పాటు మంచినీటి సరఫరా విషయంలో సమస్యలు ఏదైనా ఉంటే వెంటనే కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని ముత్తుకూరు గ్రామ సచివాలయం డి డి ఓ చక్రం వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలో మేజర్ న్యూస్ తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రింది నెంబర్లకు9948416364 , 9618743185 కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు.

## కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లి కానుక



**కొండాపురం మేజర్ :::** ఆదిమూర్తిపురం గ్రామం లో ఒంగోలు శేషగిరి కుమారుడు వివాహనికి కాకర్ల ట్రస్ట్ అధినేత ఉదయగిరి తెలుగుదేశం పార్టీ నాయుకుడు కాకర్ల సురేష్ పెళ్లి కానుక తరుపున 10వేలు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో మండల మాజీ తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు,టీడీపీ నాయకులు కొల్లా రామకృష్ణ, ఐతా వెంకటేష్, పాటిబండ్ల వేణు, తలపనేని నరసపనాయుడు, ఇంకా కార్యకర్తలు పాల్గొనటం జరిగింది..

# ఆర్యవైశ్యుల ద్రోహి వెల్లంపల్లి - కావలి టిడిపి ఆర్యవైశ్య నేతలు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం టిడిపి కార్యాలయం నందు ఆర్యవైశ్య నేతల ఆధ్వర్యంలో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

నేతలు మాట్లాడుతూ, వెల్లంపల్లి శ్రీనివాస్ సవాల్ కు ప్రతిసవాల్ విసిరిన టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ కి మద్దతుగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని, ఆర్యవైశ్యులకు టీడీపీ ఏం చేసిందో చర్చకు రావాలన్న వెల్లంపల్లికి కనీస జ్ఞానం లేదన్నారు.కార్తీక మాసంలో వన సమారాధనకు భూమి పూజ చేస్తే దానిని అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు... ? డిసెంబర్ 3న విజయవాడ కన్యకాపరమేశ్వరి ఆలయంలో చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తోందని, ఆర్యవైశ్యులపై జరుగుతున్న కక్షసాధింపు ధోరణి పై విరుచుకుపడ్డారు.ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, కులం పేరుతో అంచలంచెలుగా ఎదిగిన వెల్లంపల్లి శ్రీనివాసరావు ఈరోజు మంత్రి పదవికి కళంకం తెచ్చారని, గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఆర్యవైశ్యులపై వైసీపీ ప్రభుత్వం చేసిన దాడులు అందరికీ తెలుసని, ఈరోజు తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడే స్థాయి వెల్లంపల్లికి లేదని ఖండించారు.ఇప్పటికైనా వైసిపి నాయకులు సవాళ్లు చేయడం మాని, విజ్ఞతతో ఆర్యవైశ్యులకు మంచి చేయాలని హితవు



పలికారు.ఈ సమావేశంలో కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోతుగంటి అలేఖ్య, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, సెక్రటరీ చవల మురళి, తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు చవల రామకృష్ణ, పోతుగంటి శ్రీకాంత్, కటకం రాము, వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, అచ్యుత శ్రీకాంత్, నటుకుల వెంకట సురేష్, ఇడిముక్కల పవన్ తదితరులు పాల్గొన్నారు

# నిడుగుర్తి గ్రామంలో జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం




**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో గురువారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగినది.నిడుగుర్తి పంచాయతీ సర్పంచ్ మల్లాపు నాగరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి,వాకాడు మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,వైకాపా మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ శేఖర్ రెడ్డి లు ఆవిష్కరించారు. అక్కడికి విచ్చేసిన వారందరికీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వైకాపా జెండాని నాయకుల ఆవిష్కరించారు. నిడుగుర్తి పంచాయతీ అభివృద్ధిలో సహకరిస్తున్న వాకాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి ని సర్పంచి మల్లాపు నాగరాజు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ కి జగనే కావాలంటే సుదీర్ఘంగా దామోదర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దువ్వూరు మధుసూదన్ రెడ్డి, పూడిరాయదొరువు ఉప సర్పంచ్ బివెంకటరత్నం,వైకాపానాయకులు పెళ్లూరుకోటేశ్వరరెడ్డి, ఈదూరు వెంకటాద్రి,సుబ్బారెడ్డి,ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులుకు హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై అవగాహన.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎ.పి. శాక్స్ సూచనలతో నెల్లూరు, తిరుపతి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం సహకారంతో గురువారం నాయుడుపేట నవజీవన్ సి.సి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని లోతువాని గుంట ప్రభుత్వ హైస్కూల్ లో హెచ్. ఐ.వి,ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజి మాట్లాడుతూ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ సుఖ వ్యాధులు ఎలా వస్తాయో వివరించారు.అసురక్షితమైన లైంగిక క్రియ,అసురక్షితమైన రక్త మార్పిడి,కలుషితమైన సూదులు, సిరంజిల ద్వారా హెచ్ .ఐ.వి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వస్తుందని తెలియజేశారు. ఈ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలువివరించారు. ఒక వేళ వేస్తే ఎ.ఆర్.టి మందులు వాడుతూ జీవించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు పాజర్ల ప్రసాద్,కే సూర్య రావు,నవజీవన్ సి.సి ప్రాజెక్టు ఓ.ఆర్.డబ్ల్యు లు యన్. చందన,సిహెచ్ సుప్రజ,కే



మంజుల,టి నందిని, ఏ కవిత, ఎం కీర్తి,ఎ.యన్.యమ్ జి. హరిత పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు

### తడ మండల వైఎస్ఆర్ సీ పి కన్వనర్ ఆర్ముగం

**తడ మేజర్ న్యూస్** కులమతాలకుపార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని వైయస్సార్ సీ పీ మండల కన్వీనర్ ఆర్ముగం పేర్కొన్నారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య గారి సూచనల మేరకు వై ఏ పి నీడ్స్ జగన్ కార్యక్రమం ను గురువారం మండల పరిది లోని తడ కంద్రిగ 1 సచివాలయం లో సర్పంచ్ తుమ్మ జయ ప్రద గారు అధ్యక్షత న ఆంధ్రప్రదేశ్ కి మరలా జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ ఆమోస్ బాబు గారు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కన్వీనర్ కెలవి .ఆర్ముగం గారి అద్వర్యం లో తడ కంద్రిగ బజారు కూడలి నందు వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు ఎంపీపీ కొలవి రఘు , టి. శశి కుమార్ , పూడి మాజీ సర్పంచ్ మురుగన్ , మండల



కో-ఆప్షన్ హుస్సేన్ , బి.గురు స్వామి , ఎం.రమేష్ ,శివకుమార్ , రమేష్ గారు వైస్సార్సీపీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

### వికసిత్ భారత్ సంకల్పయాత్ర..

### ఎంపీడీవో గోపి..

**సంగం. మేజర్ న్యూస్.** సంగం మండలం వంగళ్లు ,జంగాల కండ్రిక గ్రామాలలో అధికారులు నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఎంపీడీవో గోపి, జిల్లా కోఆర్డినేటర్ ముక్కు రాధాకృష్ణ గౌడ్,బీజేపీ నాయకుల తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ముందుగా దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు చిట్టచివర లబ్ధిదారునికి చేరేవరకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం పనిచేయాలని తద్వారా వికసిత్ భారత్ ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరమ్మ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విజయ శ్రీ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్,బీజేపీ ఆత్మకూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, ఏపీఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పరుగులు తీస్తుంది.

### జడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య.



**విడవలూరు మేజర్ న్యూస్.** రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా సమపాలల్లో పరుగులు తీస్తుందని విడవలూరు జడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య అన్నారు మండలంలోని వరిని దండిగుంట గాదెలదిన్నె గ్రామాలలో గురువారం జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సంక్షేమం అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాయని ఆరోపించారు అయితే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నుంచి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా వేగంగా పరుగులు తీస్తుందని తెలిపారు అయితే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని తెలిపారు అయితే ప్రజల మాత్రం జగన్మోహన్ రెడ్డి పాలనను అంగీకరిస్తున్నారని మరోసారి కూడా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు రావెళ్ల మల్లికార్జున వెంకటేశ్వర్లు సుప్రజ ఎంపీటీసీ భక్తవత్సలయ ఎంపీడీవో శ్రీనివాసులు మండల వైయస్సార్సీపి కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి అచ్యుత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### అటవీ శాఖలో పట్టుబడిన వాహనాల వేలం.



**నెల్లూరు మేజర్ న్యూస్:** జిల్లాలో అటవీ శాఖలో ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి ఆవులు చంద్రశేఖర్ తెలిపారు. ఈ జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎర్రచందనం, అక్రమ రవాణా తరలిస్తూ పట్టుబడిన పలు రకాల వాహనాలను డిసెంబర్ లో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో తేది ప్రకటించి వేలంలో పాల్గొనేందుకు ఔత్సాహికులను ఆహ్వానిస్తామన్నారు.

# గిరిజనులంతా కాకాణి తోనే

**- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలవడం కాదు, టికెట్ కూడా అనుమానమే.**

**- భారీ మెజార్టీ తో కాకాణి గెలుపు తధ్యం**

**- మంత్రిపై విష ప్రచారాలకు ఖండన**

**- గిరిజన సంఘాల జెపిసి రాష్ట్ర అధ్యక్షులు: పాలకీర్తి రవి**



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** గత రెండు రోజులుగా రాష్ట్ర శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై విష ప్రచారం చేస్తు తనది కాని యానాది సంఘాన్ని అడ్డం పెట్టుకొని ఓ గిరిజన సంఘం నేత చేస్తున్న అక్రమాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మంత్రి కాకాణికి సంగిభావం తెలుపుతూ గిరిజన సంఘాల జెపిసి రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి మరియు గిరిజన సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ గిరిజన సంఘం నేతకు వెనక పదిమంది గిరిజనులు కూడా లేకుండా మా మంత్రి పై విష ప్రచారం చేస్తూ, సర్వేపల్లి నియోజకవర్గ గెలుపు ఓటముల గురించి నిర్ణయించే దమ్ము ఎలా వచ్చింది అని ప్రశ్నించారు. నీ వెనక ఉండి నడిపిస్తున్న టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో గిరిజనులు ఓటు అనే ఆయుధంతో మా సత్తా చూపించి శాశ్వతంగా ఇంటికి పంపిస్తామని, రాజకీయ సన్యాసం అంతే ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. తమకు ఎవరు మేలు చేసేది, ఎవరు కీడు చేసేది గ్రహించలే శక్తి గిరిజనులకు ఉందన్నారు. తమ మధ్య గొడవలు పెట్టి లబ్ది పొందాలని చూసే వారికి ఓటుతో తగిన గుణపాఠం చెబుతామన్నారు. గతంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమిరెడ్డిని ఓడిస్తానని చెప్పి 2004, 2009లో ఓడించారాని తర్వాత మా మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి 2014, 2019లో ఓడించారాని ఇప్పుడు మరలా 2024లో ఓడించడం తథ్యమన్నారు. మీ జాతకంలో సర్వేపల్లి నియోజకవర్గం నుంచి గెలిచే పరుస్థితి లేదని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని కుట్ర రాజకీయాలకు స్వస్తి చెప్పి హరే రామ హరే కృష్ణ అనుకుంటు మీ చంద్రబాబు నాయుడు జపం చెసుకొని రాజకీయ అస్త్ర సన్యాసం తీసుకొంటే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. టిడిపి యువ నాయకులు కాబోయే రథసారాధులు పులకేసి నాయుడు అలియాస్ లోకేష్ బాబు చెప్పిన వరుసగా ఆరు సార్లు ఓటమిపాలైన నాయకులకు బి ఫాన్స్ ఇవ్వనని కంటపదంగా చెప్పిన విషయం గుర్తు చేశారు. పై సమావేశంలో పలువురు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబును కలిసిన కిషోర్ నాయుడు.**

**సాదర స్వాగతం పలికిన**

**చిట్టమూరు తెదేపా నాయకులు.**







**చిట్టమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన సందర్భంగా ఆపార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,స్థానిక మండల నాయకులు పలువురు ఘన స్వాగతం పలికారు.గురువారం రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబుకు కిషోర్ నాయుడు పుష్పగుచ్చం అందించి,సాదర స్వాగతం పలికారు.ఆయనతో పాటు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మైనార్టీ సెల్ నాయకులు ఎస్ కె రషీద్,కమతం పోలయ్య,మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,మండల యువత అధ్యక్షులు దొడ్డగ వెంకట రమణయ్య,తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ రైతు విభాగం అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,జిల్లా యువత ఉపాధ్యక్షులు, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,స్థానిక నాయకులు పలువురున్నారు

# వైకాపా నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించాలి.



**కోవూరు మేజర్ న్యూస్.**రాష్ట్రంలో ఉన్న వైకాపా దురాలోచన పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించే విధంగా పవన్ కళ్యాణ్ చంద్రబాబుల పోరాటంతో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోవూరు టిడిపి ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మరియు జనసేన జిల్లా నాయకులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి అన్నారు. కోవూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు చాలా ఆనందంగా కలిసి పనిచేయడం సంతోషకరం అని వైకాపా విముక్తి ఆంధ్రప్రదేశ్ కోసం కలిసి పనిచేద్దాం అని పవన్ కల్యాణ్ గారు చంద్రబాబు గారు కలిసి ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఇరు పార్టీలు కలిసి గ్రామ స్థాయి నుంచి కూడా చక్కగా కలిసి పనిచేస్తున్నారు అని పవన్ కళ్యాణ్ గారు అందించిన సహకారం తెలుగుదేశం పార్టీలో మంచి ఉత్సాహాన్ని నింపింది అని కచ్చితంగా వైకాపా ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజాస్వామ్య ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 20వ డివిజన్లో 'వై ఏపీ నీడ్స్ జగన్'

**జోరు వానలోను కార్యక్రమంకు ౧**

**భారీగా హాజరైన డివిజన్ ప్రజలు**

**ఎంపి ఆదాల సూచనల మేరకు'వై ఏపీ నీడ్స్ జగన్'లో**

**పాల్గొన్న కొండ్రెడ్డి రంగారెడ్డి**

**రాష్ట్రానికి సియం జగన్....**

**రూరల్ కు ఎంపి ఆదాల అవసరం౹ కొండ్రెడ్డి**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన**

**విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి**

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం ఆ డివిజన్ ఇంచార్జీ, శ్రీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు ( ఆర్ఎస్ఆర్) అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓవైపు జోరు వాన కురుస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఉన్న విశ్వాసం, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిపై ఉన్న అభిమానంతో కార్యక్రమానికి డివిజన్లోని ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తెలిపే పథకాల పట్టికను విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి డివిజన్ ఇన్చార్జీలు, క్లస్టర్ నాయకులు, జే సి ఎస్ కన్వీనర్లు, స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి స్థానికులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎక్కడ చూడని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు నేరుగా ఇళ్ళకే చేరుతున్నాయని, అన్ని పథకాలు సంబంధించిన నగదు దళారుల చేతులకి వెళ్లకుండా నేరుగా మహిళల ఖాతాలకే చేరుతున్నాయన్నారు. అందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న మంచి నిర్ణయాలే కారణమన్నారు. అందుకే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని ప్రజలందరు సీఎం చేసిన మంచిని గుర్తు పెట్టుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ముక్తకంఠంతో వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గడచిన ఏడు నెలల స్వల్ప కాలంలోనే నెల్లూరు రూరల్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి వందల కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని పేర్కొన్నారు. అందుకే నెల్లూరు రూరల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పదంలో నడవాలంటే మనకు 2024 ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అయితేనే నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళు తుందని, అదేవిధంగా ప్రశాంతత వాతావరణంలో నియోజకవర్గం ఉంటుందని ఈ అంశాలను ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కొండ్రెడ్డి రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతకుముందు డివిజన్ ఇంచార్జి రావు శ్రీనివాస్ రావు డివిజన్ ప్రజలకు ఇప్పటివరకు అందిన పథకాల వివరాలను క్షుణ్ణంగా వివరించారు. అనంతరం



డివిజన్లోనే దొమ్మరపాలెంలో పార్టీ జెండాను విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను డివిజన్లోనే ఎరుకులపాలెంలో ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ ఇంచార్జి తాళ్లూరి సురేష్ బాబు, క్లస్టర్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, క్లస్టర్ ఉపాధ్యక్షులు దువ్వూరు భాస్కర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ మోయల్ల సురేష్ రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం కన్వీనర్లు చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గొడుసు సరళమ్మ, పోతురాజు రమాదేవి, కడివేటీ లక్ష్మీ ప్రసన్న, వాసంతి రెడ్డి, రసూల్, బి.సి మహిళా నాయకురాలు పద్మజా యాదవ్, పాలకుర్తి శ్రీనివాసులు, ఆరుగుంట రాజా రెడ్డి, ఆరుగుంట పిచ్చిరెడ్డి, వెంకట శేషారెడ్డి, రవీంద్రావరెడ్డి, రామ్మోహన్ (చంటి) గడ్డం రఘు, రామయ్య, మధు, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, మనోహర్, సంతోష్, ప్రసన్న, ఏడుకొండలు, మనోజ్, రాజేశ్వరి, కృష్ణ వేణి, భాగ్యమ్మ, బుజ్జయ్య, స్థానిక నాయకులు, స్థానికంగా ఉన్న 200 మంది స్థానిక ప్రజలు స్థానిక యూత్ పాల్గొన్నారు.